నరేశ్‌రెడ్డి కుటుంబానికి ప్రముఖుల పరామర్శ

మరిపెడ, అక్టోబర్ 6: పురుషోత్తమాయగూడేనికి చెందిన నూకల నరేశ్‌రెడ్డి రెండు రోజులక్రితం మృతి చెందగా, ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి నరేశ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట నాయకులు మహేందర్‌రెడ్డి, రాంలాల్, అంబరీష ఉన్నారు.

నరేశ్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, సురేందర్‌రెడ్డి

ద్విచక్రవాహనం చోరీ

దంతాలపల్లి, అక్టోబర్ 6: మండల కేంద్రంలో బ్యాంకు ఎదుట నిలిపిన బైక్‌ను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసిన ఘటన మండలంలో జరిగింది. వేములపల్లి గ్రామానికి చెందిన గుమ్మడవెల్లి సాలయ్య ఈనెల 5న దంతాలపల్లిలోని యూనియన్ బ్యాంకు ఎదుట బైక్ నిలిపి లోపలికి వెళ్లాడు. అనంతరం వచ్చి చూసే సరికి కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసిన్నట్లు బాధితుడు సాలయ్య తెలిపాడు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సీసీ కెమెరాలను పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కురవి: అంబేద్కర్ విగ్రహం ఎదుట మాట్లాడుతున్న కులసంఘాల ప్రతినిధులు

కార్యదర్శిని వేధించిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

కురవి, అక్టోబర్ 6: తట్టుపల్లి జీపీ కార్యదర్శిని మానసికంగా వేధించి, ఆమె ఆత్మహత్యాయత్నానికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి తప్పెట్ల వీరన్న, జిల్లా అధ్యక్షుడు, దళిత రత్న కామ సంజీవరావు, విద్యావంతుల సిండికేట్ రాష్ట్ర కన్వీనర్ గుగులోత్ కిషన్‌నాయక్ అన్నారు. ఆదివారం కురవిలోని అంబేద్కర్ సెంటర్‌లో పలు కులసంఘాల నాయకులు సమావేశమయ్యారు. మండల అధ్యక్షుడు ఇరుగు వెంకన్న మాట్లాడుతూ.. తట్టుపల్లి జీపీ కార్యదర్శి వంగూరి నాగలక్ష్మిని అదే గ్రామానికి చెందిన దొంతు యాదగిరి గౌడ్(డీవైగిరి) ఏడాదిగా మానసికి ఒత్తిడికి, వేధింపులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ఆత్మహత్యాయత్నానికి కారణమైన డీవైగిరిని వెంటనే అరెస్టు చేయాలని పలు దళిత గిరిజన సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలిపి డిమాండ్ చేశారు. అదేవిధంగా మహబూబాబాద్ ప్రభుత్వ ఏరియా దవాఖానలో చికిత్స పొందుతున్న పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మిని దళిత, గిరిజన సంఘాల నాయకులు పరామర్శించారు. డివైగిరిని వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు చాగంటి రమేశ్, ఆల్ ఇండియా షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు సోమవరపు వీరస్వామి, బహుజన సమాజ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి నాయకుడు ఐతం ఉపేందర్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రజనీకాంత్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుడు సామెల్ డియాండ్ చేశారు. మండల అధ్యక్షుడు ఇరుగు వెంకన్న, మాల మహానాడు మండల అధ్యక్షుడు కామెండ్ల వీరన్న, స్కూల్ మాజీ చైర్మన్ మిరియాల లక్ష్మయ్య, ఇరుగు రవీందర్, కందిపాటి వీరన్న, అనీల్, జంగం రవి, మహంకాళి మల్లయ్య పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి

మహబూబాబాద్ రూరల్: కురవి మండలం తట్టుపల్లి జీపీ కార్యదర్శిని వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సంజీవరావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న కార్యదర్శిని పరామర్శించారు. ఉన్నతాధికారులు పూర్తి విచారణ జరిపి మహిళకు న్యాయం చేయాలన్నారు.

కురవి: బతుకమ్మ వేడుకల్లో కోలాటం ఆడుతున్న మహిళలు

గార్ల: బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

- మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్
- జిల్లాలో ఐదోరోజు ఘనంగా అట్ల బతుకమ్మ వేడుకలు

కురవి/ డోర్నకల్, అక్టోబర్ 6: తెలంగాణ బతుకు, సంస్కృతికి ప్రతీక బతుకమ్మ అని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. కురవి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐదో రోజు బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటా యి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ తొలుత దుర్గమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలతో సత్యవతిరాథోడ్ ఆడిపాడారు. మన సంస్కృతిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు నూతక్కి నర్సింహారావు, సాంబశివరావు, సంగెం భరత్, సంగెం రమాదేవి, చిత్తనూరి శ్రీను, రమ, నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కురవి: పాఠశాల క్రీడా మైదానంలో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మహిళలు

ఆలయాల్లో అట్ల బతుకమ్మ..

మహబూబాబాద్ రూరల్: పట్టణంలోని మహిళలు వేణుగోపాలస్వామి ఆలయం, రామచంద్రాపురం కాలనీ, వేంకటేశ్వర బజార్ వద్ద మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి ఆడి పాడారు. పాత బజార్‌లోని మార్కండేయ గుడిలో మహిళలు బతుకమ్మ పండుగ సందడి చేశారు. ఎన్టీఆర్ స్టేడియంలో పట్టణ మహిళలు భారీ సంఖ్యలో హాజరై సంప్రదాయ కోలాటాలు, పాటలతో ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. అనంతరం పట్టణంలో నిజాం చెరువు బతుకమ్మ ఘాటు వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

డోర్నకల్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు

గార్లలో బతుకమ్మ వేడుకలు

గార్ల: మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఐదోరోజు మహిళలు అట్ల బతుకమ్మను వైభవంగా జరుపుకొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి సంబురాల్లో పాల్గొన్నారు. తండాలక్ష్మి, బుర్న పద్మ, బూరగడ్డ సుజాత, కందునూరి కవిత, సుజాత, అనసూర్య మంగమ్మ పాల్గొన్నారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు: తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుకలని ఎస్సై చిర్ర రమేశ్‌బాబు అన్నారు. ఆదివారం మండలంలోని మునిగలవీడు గ్రామంలో నవభారత్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అక్కడ మహా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ ఆటలు ఆడారు. కార్యక్రమంలో నవీన్‌రావు, నవభారత్ యూత్ అధ్యక్షుడు సల్లాని ప్రవీణ్‌రావు, వినోద్, సీతారాములు, పాషా, సభ్యులు పాల్గొన్నారు.

రేపు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 6: నిరుద్యోగ యువతీ యువకులకు ఈ నెల 8న పట్టణంలోని ఏబీ ఫంక్షన్ హాల్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదివారం తెలిపారు. గ్రూమింగ్ ఎక్సలెన్స్ వారి సహకారంతో జామ్‌మేళా ఏర్పాటు చేస్తున్నామని, 40 కంపెనీలకు పైగా పాల్గొంటాయన్నారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, బీటెక్ వంటి విద్యార్హతలున్న వారు ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జాబ్ మేళాను వినియోగించుకోవాలి

నర్సింహులపేట: నిరుద్యోగ యువతీ యువకుల కోసం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై సురేశ్ అన్నారు. అదివారం ఆయన మాట్లాడుతూ..ఈనెల 8న జిల్లా కేంద్రంలోని ఏబీ ఫంక్షన్ హాల్‌లో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాలో సుమారు 40 కంపెనీలు పాల్గొంటాయని పేర్కొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థికసాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఇనుగుర్తి, అక్టోబర్ 6: మండలంలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన మల్లం యాకయ్య మంత్రాల నెపంతో ఇటీవల హత్యకు గురయ్యాడు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నామాల మహేశ్ ఆధ్వర్యంలో మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి బీఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. అనంతరం యాకయ్య కుమారుడు రమేశ్‌కు రూ.9వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుండా వెంకన్న, మాజీ సర్పంచ్ దర్శనం భిక్షపతి, రాయిలి శేఖర్, రమేశ్, సుధాకర్, చిన్నాల కట్టమల్లు, రాయిలి గంగాధర్ ఉన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

కేసముద్రం, అక్టోబర్ 6: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఎంసీపీఐ మండల కన్వీనర్ మర్రిపల్లి మొగిళి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వాలని, పింఛన్ పెంచాలని, రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలన్నారు. రైతులు యాసంగి పంటల సాగుకు పెట్టుబడి డబ్బులు లేక తీవ్ర బ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాన్నారు. మహిళలకు బతుకమ్మ చీరెలకు బదులుగా రూ.వెయ్యి ఇవ్వాలని, అధిక వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలన్నారు.

పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ చేయాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 6: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా నాయకుడు గునికంటి రాజన్న అన్నారు. ఆదివారం మండలంలోని అమనగల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక హామీలిచ్చిందని, వాటిని అమలు చేయటంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో దుడ్డెల రామ్మూర్తి, సుధాకర్, శంకర్, లచ్చిరాం, యశోద, ఉమేశ్ పాల్గొన్నారు.

కేసముద్రంలో..

కేసముద్రం: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు రూ.2లక్షల వరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని సీపీఎం నాయకుడు బొబ్బాల యాకూబ్‌రెడ్డి అన్నారు. ఆదివారం కేసముద్రంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పేద ప్రజలకు ఇబ్బందులు కల్గించవద్దన్నారు. ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపట్టడానికి అనుమతులు ఇచ్చిన అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలపై జరుగుతున్న లైంగికదాడి, హత్యలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు మార్తినేని పాపారావు, చాగంటి కిషన్, జల్లె జయరాజ్, మెడెం వెంకటేశ్వర్లు, సావత్రి, కావటి నర్సయ్య, గొడిశాల వెంకన్న, గుగులోత్ కేశ్య, ఎల్లయ్య, జలేందర్, లక్ష్మయ్య, రాంబాబు ఉన్నారు.

రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 6: మున్సిపాలిటీ పరిధి నెహ్రూ సెంటర్ నుంచి పత్తిపాక వరకు ఉన్న రోడ్డు గుంతలమయంగా మారిందని సీపీఎం జిల్లా నాయకుడు సమ్మెట రాజమౌలి అన్నారు. ఆదివారం పత్తిపాకలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రోడ్డు వెడల్పులో భాగంగా అన్ని ఇండ్లను కూల్చి కేవలం మూడు ఇండ్లను తీయకుండా మిగతా రోడ్డు మొత్తం వేయకుండా నిలిపివేయడం సరికాదన్నారు. వెంటనే అధికారులు స్పందించి రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. మహేందర్, ఆనంద్, ప్రభాకర్, బాబురావు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా నవీన్

మరిపెడ, అక్టోబర్ 6: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్) మరిపెడ మండల అధ్యక్షుడిగా బురహాన్‌పురం గ్రామానికి చెందిన గుగ్గిళ్ల నవీన్‌ను ఎన్నుకున్నట్లు జిల్లా కమిటీ బాధ్యుడు రమేశ్, ప్రవీన్ ఆదివారం అన్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రవి, స్వామి, రంగన్న, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య ఉన్నారు.

ఇనుగర్తి: ఇరువర్గాలను చెదరగొడుతున్న ఎస్సై మురళీధర్‌రాజ్

కాంగ్రెస్‌లో వర్గపోరు

- ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకల్లో బహిర్గతం
- ఇరువర్గాల మధ్య ఘర్షణ.. చెదరగొట్టిన పోలీసులు

ఇనుగుర్తి/ కేసముద్రం, అక్టోబర్ 6: కాంగ్రెస్ పార్టీలో చాపకింద నీరులా విస్తరిస్తున్న వర్గపోరు తారస్థాయికి చేరింది. మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ పుట్టినరోజు వేడుకలను ఆదివారం ఇనుగుర్తి, కేసముద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో నిర్వహించారు. ఎమ్మెల్యే ఓ వైపు కేక్ కట్ చేస్తుండగానే ఒక్కసారిగా మండల కాంగ్రెస్‌లో వర్గపోరు బయటపడింది. దీంతో కొంత కాలంగా మం డల కాంగ్రెస్‌లో ముదురుతున్న వర్గపోరు బయటపడింది. వారిని గమనించిన ఎమ్మెల్యే కనీసం ఆపే ప్రయత్నం కూడా చేయకపోవడంతో కాంగ్రెస్ నాయకులు అవాక్కయ్యారు. నువ్వేంత అంటే నువ్వేంత అంటూ ఒకరినొకరు దూషించుకున్నారు. వారిని గమనించిన ఎస్సై మురళీధర్ రాజ్ ఇరువర్గాలను సముదాయించి అక్కడి నుంచి పంపించారు. కేసముద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో పార్టీ మండల నాయకుడు అల్లం నాగేశ్వర్‌రావు (వేం నరేందర్‌రెడ్డి వర్గం) ఎమ్మెల్యే మురళీనాయక్ సూచన మేరకు వేడుకలకు ఏర్పాట్లు చేశారు. అంబేద్కర్ సెంటర్‌లో వేడుకలకు ఎమ్మెల్యే వర్గానికి చెందిన అంబ టి మహేందర్‌రెడ్డి ఏర్పాట్లు చేశారు. కాగా, తన వర్గానికి చెందిన అంబటి మహేందర్‌రెడ్డి ఏర్పాటు చేసిన వేడుకలకు ఎమ్మెల్యే మురళీనాయక్ హాజరై కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ ఆధ్వర్యం లో అల్లం నాగేశ్వర్‌రావు పొట్టి శ్రీరాములు సెంటర్‌లో స్టేజీ వేసి వేడుకలకు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మురళీనాయక్ పిట్టి శ్రీరాములు సెంటర్ వద్ద స్టేజీ ఎదుట నుంచి గూడూరుకు వెళ్లారు. కార్యకర్తలు అభివాదం చేస్తున్నప్పటికీ ఎమ్మెల్యే వాహనం నిలుపకుండా వెళ్లడంతో కాంగ్రెస్ కార్యకర్తలు నిరుత్సాహంతో వెళ్లిపోయారు.

మున్సిపాలిటీలోని సమస్యలు పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

డోర్నకల్, అక్టోబర్ 6: మున్సిపాలిటీలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శిగా ఎండీ నవాబ్‌ను ఎన్నుకున్న సందర్భంగా నిర్వహించి సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలో ప్రధానంగా తాగునీరు, డ్రైనేజీ, కరెంట్, వీధి కుక్కల సమస్యలు ఉన్నాయన్నారు. ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు. సీపీఎం నాయకులు బొమ్మన అశోక్, జేవీఆర్, ఎండీ నవాబ్, దాసరి మల్లేశం, పెంటిక వెంకట్రాములు పాల్గొన్నారు.

సమాజ సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం


నూతనంగా ఎన్నికైన క్లబ్ కార్యవర్గం

పెద్దవంగర, అక్టోబర్ 6: సమాజ సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ పనిచేస్తున్నదని క్లబ్ ప్రతినిధి డాక్టర్ కే రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సాయి గార్డెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతనంగా పెద్దవంగర మండలంలో లయన్స్ క్లబ్ ఏర్పడి మొదటి దశలోనే ఎన్నో కార్యక్రమాలు చేసిందన్నారు. అందరి సమన్వయంతో సమాజానికి సేవలందిస్తూ మంచి ఖ్యాతిని ఘటించిందన్నారు. రెండోసారి మండల లైన్స్ క్లబ్ కమిటీ మంచి స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా ఎదునూరి శ్రీనివాస్, కార్యదర్శిగా ఎదునూరి రేణుక, కోశాధికారిగా రాపోలు శ్రీనివాస్, కార్యవరాన్ని ఎన్నుకున్నారు. సమావేశంలో క్లబ్ ప్రతినిధులు లక్ష్మీనరసింహారావు వెంకటరెడ్డి, శ్రీదేవి, శారద, వెంకట్‌రెడ్డి, కిరణ్‌కుమార్, వెంకన్న పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్‌లో తడిసిన మక్కలు

తడిసిన మక్కలు

కేసముద్రం, అక్టోబర్ 6: వ్యవసాయ మార్కెట్‌లో ఆదివారం కురిసిన వర్షానికి మక్కజొన్నలు తడిశాయి. రైతులు వానాకాలంలో సాగు చేసిన మక్కజొన్న పంట చేతికి అందివస్తుండడంతో మార్కెట్‌కు తీసుకొచ్చి ఆరబోస్తున్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా కురిసిన వర్షానికి మక్కజొన్నలు తడిశాయి. రైతులు టార్పాలిన్లు కప్పినప్పటికీ వరద అడుగు భాగంలో తడిసిపోయాయి.

హమాలీ కార్మికుల ధరలు పెంచాలి

గార్ల, అక్టోబర్6: అసంఘటిత రంగా కార్మికులకు సీపీఎం అండగా నిలిచి, వారి సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాటలు చేస్తున్నదని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు భాస్కర్ అన్నారు. ఆదివారం వర్తక సంఘం భవనంలో నిర్వహించిన పార్టీ నాలుగు హమాలీ శాఖల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా హమాలీ కార్మికుల ఎగుమతి, దిగుమతుల ధరలు పెంచాలని పోరాటలు చేస్తుందన్నారు. తొలుత పార్టీ జెండాను సీనియర్ నాయకుడు అంబటి వీరస్వామి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు కందునూరి కవిత, భూక్యా హరినాయక్, మండల నాయకులు వెంకటేశ్వర్లు, ఈశ్వరలింగం, నాగమణి, రామకృష్ణ, నాగరాజు, ఇస్తారి, సర్వయ్య, సర్వర్, ప్రవీన్, మల్లయ్య, మహేశ్వరరావు పాల్గొన్నారు.


మహాసభలో మాట్లాడుతున్న భాస్కర్

వెంకటరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రెడ్యానాయక్

మృతుడి కుటుంబానికి రెడ్యా పరామర్శ

చిన్నగూడూరు, అక్టోబర్ 6: మండలంలోని జయ్యారం గ్రామానికి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీపీ పద్మ భర్త వల్లూరి వెంకటరెడ్డి దశదినకర్మ ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పాల్గొని వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కటుంబ సభ్యులు ప్రతీప్‌రెడ్డి, చెన్నారెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట డీఎస్ రవిచంద్ర, చెక్కల శ్రీను, సురేశ్, బిచ్చ ఉన్నారు.

సమసమాజ స్థాపనకు కృషి చేయాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 6: భారత రాజ్యాంగ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కేవీపీఎస్ జిల్లా నాయకుడు కుర్ర మహేశ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని కుండ్లకుంట కాలనీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 75 ఏండ్ల స్వాతంత్ర్య భారత దేశంలో నేటికీ కుల వివక్ష, అంటరానితనం ఉన్నదని, సమాజంలో అసమానతలు లేని సమసమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. చీపిరి యాకయ్య, సురేశ్, ముత్తయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలను సాధించాలి

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 6: అమరవీరుల ఆశయాలను సాధించాలని స్వాతంత్ర్య సమరయోధుల సంఘం నాయకుడు సింగు రమేశ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి మాట్లాడారు. ప్రతి నెలా మొదటి వారంలో అమరవీరులకు నివాళులర్పించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపపారు. నేటి యువత వారి ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మత్తిలింగం, సుభద్ర, వెంకన్న పాల్గొన్నారు.

ఆరోగ్యకర అంశాలపై అవగాహన

మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 6: పట్టణంలో కాళోజీ వాకర్స్ అసోసియేషన్‌ను ఆదివారం నిర్వహించి, అనంతరం ఏర్పాటుచేసి సమావేశంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు డోలి సత్యనారాయణ మాట్లాడారు. పదేళ్లుగా కాళోజీ వాకర్స్ ఆధ్వర్యంలో ఆరోగ్యకర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, భవిష్యత్‌లో సైతం సేవలందిస్తూ కాళోజీ ఆశయాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో మాస శ్రీనివాసులు, విష్ణువర్ధన్, వెంకన్న, ఉపేందర్, రవీందర్, సదానందం పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం :సీఐ

గార్ల, అక్టోబర్ 6: క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని గార్ల–బయ్యారం సీఐ రవికుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని మినీ స్టేడియంలో పోలీస్, ప్రెస్‌క్లబ్ స్నేహ పూర్వక క్రికెట్ మ్యాచ్ విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడలతో స్నేహ సంబంధాలు పెరిగి శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందన్నారు. ఈ పోటీల్లో బయ్యారం ప్రెస్ క్లబ్ జట్టు విజయం సాధించింది. పోలీస్ జట్టు ద్వితీయ స్థానంతో పాటు మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌ను దక్కించుకున్నది. కార్యక్రమంలో గార్ల ఎస్సై జీనత్‌కుమార్, బయ్యారం ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది, ప్రెస్‌క్లబ్ సభ్యులు సతీశ్, సోమయ్య, వెంకటేశ్వర్లు, ప్రశాంత్, రాము, కొండల్‌రావు వెంకటరమణ, శ్రీను, శ్రీకాంత్, రవి, ప్రభాకర్‌రెడ్డి, రమేశ్, థామస్, జనార్దన్, ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న సీఐ రవికుమార్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

HOUSE FOR SALE
★ కాకతీయ యూనివర్సిటీ దగ్గర్లో, Reliance Smart Pointకి సమీపంలో నెలకు 25K Rents వచ్చే North East Facingలో గల G+1 ఇల్లు (221 Sq.yds) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 8639002604.
NTW-000

BUSINESS OFFER
★ Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516.
NT-333073

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్